చీకటి!

దరిద్రంలాంటి చీకటి... అమావాశ్య చీకటి! దేశాన్ని ముంచెత్తే నల్లబజార్లాంటి చీకటి... ఏ వెలుగులూ ప్రవ రింపని బడుగు జీవితాల్లాంటి చీకటి...

చుట్టూ... చీకటి... కారుచీకటి!!

కాళింది కన్నుల్లో నీటిపొర నిలిచింది—ఆమె చూపుల్లో దైన్యం నిండివుంది—ఆమెకెదురుగా చమురు చాలక కొడిగట్టిపోతున్న దీపం బతుక్కోసం గిజగిజలా డుతోంది! చిన్న గాలి అలకు కూడా చలించిపోయే గోరంత దీవం... ఈ దీవం ఏ కొండలకు వెలుగుని స్తుంది?

మినుకు మినుకుమంటున్న ఆ దీవశిఖలో ఏవేవో ఆకారాలు అస్పష్టంగా కన్పిస్తున్నాయి కాళిందికి... కొడిగ ట్టిపోయినవి... కొడిగట్టిపోతున్నవీ—గజిబిజిగా గతం తాలూకు నీలి నీడలు... అనంతచీకట్లను పారద్రోలే దీపానికి దిగువభాగంలో చీకటే వుంటుంది.

చీకటి వెలుగుల కలయికే జీవితం. మరి... ఏ వెలుగూ ప్రసరించని చీకటి జీవితాలు మృత్యువుతో సమానం కావా?

ఎక్కడో దూరంగా గుభిల్లుమని పెద్ద చప్పుడు—ఆ వెంటనే చిటపటలాడుతూ ధ్వనులు—పండగ... ఎప్పుడో కొన్నివేల సంవత్సరాల క్రితం ప్రజలను హింసించిన రాక్షసుడు చచ్చిపోయినందుకు ఈనాడు పండగ జరుపుకుంటున్నారు—మరి నేటి రాక్షసుల సంగతో—నరరూప రాక్షసులతోపాటు ప్రకృతి కూడా ప్రళయగర్జన చేస్తుంటే తమ బతుకుల్లో కన్నీటివరదలు కాక ఏమిటి?

కాళింది జ్ఞాపకాలు గతంలోకి... పరుగులెత్తేయి!

* * *

ఆకలికి ఏడుస్తున్న చిన్నారి శిశువుకి పాలుపట్టి నిదురపుచ్చి గుడిశలోంచి బయటకొచ్చింది కాళింది—దినకరుడు పడమటి కొండల్లో క్రుంగిపోయేవేళ—ఆకాశం నిండా కారుమబ్బులు కమ్ముకునివున్నాయి—పడితే మంచి వర్షమే పడొచ్చునన్పించింది.

తూర్పుదిశ నించి గాలి తిరిగింది—చూస్తుండగానే మేఘాలు కదిలి, ఒకదానినొకటి కలిసి చిక్కనై చినుకుల్ని రాల్చడం మొదలు పెట్టేయి.


'మావ తొరగా వచ్చేస్తే బాగుణ్ను' అనుకుంది కాళింది పంచలో కూర్చుంటూ—ఆ క్షణంలో ఆమె ఆలోచనలన్నీ మావ మీదికే పోయాయి—

నాలుగురోజులై జ్వరంతో గుడిశలోనే వుండిపోయాడు. ఆదినారాయణ—రెక్కాడితేగాని డొక్కాడని బతుకులు మరి? రిక్షా కదిల్తేగాని రోజు సవ్యంగా కదలదు—ఆ నాలుగురోజుల జొరానికే ముంతలోదాచిన డబ్బులన్నీ మందులకీ, డాక్టరుకీ అయిపోయాయి—ఇంట్లో నరుకులూ నిండుకున్నాయి—

జొరం తగ్గి కాస్త సత్తువొచ్చాక ఈ రోజే రిక్షాతీసి బయల్దేరేడు ఆదినారాయణ.

"పోనీ యా ఒక్కరోజుకీ ఆగకూడదూ. ఎలాగో సర్దుకుందాం—రేపట్నించీ ఎలాగూతప్పదు—" అంది కాళింది ఉదయం రిక్షా తీస్తుంటే.

"ఏం పర్లేదు లేవే—ఎక్కువ బేరాలొప్పుకోన్లే" అంటూ బయల్దేరేడు—మధ్యాహ్నం భోజనం వేళకొచ్చి కాళింది చేతిలో అయిదు రూపాయల నోటు పెట్టేడు—




# వరదొచ్చి వెళ్ళింది

ఆదూరి సత్యవతీదేవి

"నూకలు కొను—రాతిరికి ఉల్లిపాయల పులుసెట్టు" అన్నాడు.

"మరీరోజుకి తొరగా ఒచ్చెయ్యాలి" అంది.

"అలాగేలేవే" అంటూ వెళ్ళేడు—అంతే!

చీకటి ముసురుకుంది—వాన కూడా ఎక్కువైంది—వానతోపాటే గాలి! ఆకాశంమీద మేఘాలు దిక్కుతోచని పక్షుల్లా పరుగులెత్తుతున్నాయి—

గుడిసెలో దీవం పెట్టి; పొయ్యిమీద బియ్యం పడేసి అరుగుమీదికొచ్చి కూర్చుంది కాళింది—

గాలి విసురు ముదిరింది—వానజోరూ హెచ్చింది—మిన్నూమన్నూ ఏకంచేసేట్టు నీటిధారలు! ఆకస్మాత్తుగా విజృంభించిన ప్రకృతిని చూసి పేటలోని జనమంతా గుడిసెల్లోనే బిక్కుమిక్కుమంటూ కూర్చున్నారు—

'మావ ఒచ్చేస్తే బాగుండును.' ఆ మాట మనసులో ఎన్నిమార్లనుకుందో కాళింది. మావ క్షేమంగా తనను చేరాలని ఎన్ని దేవుళ్ళని మొక్కుకుందో!

ఈలోగా శిశువు లేచి ఏడిస్తే వెళ్ళి పాలు పట్టింది—వంట పూర్తిచేసి గుమ్మంలోకొచ్చికూర్చుంది. వర్షపుజల్లుతో పంచంతా తడిసింది—బయటకు చూస్తోందేగాని కాళింది కళ్ళకేం కన్పించడంలేదు—చుట్టూ

చీకటి—అంధకారం— చలిగాలి రివ్వున వీచింది—గాలితోపాటు వర్షవుతుంవర కూడా లోపలికొచ్చింది—గుడిసెకప్పు ఎగిరిపోతుందా అన్నంత జోరు! కాళింది గుండెల్లో భయం క్షణక్షణానికి అధికం కాజొచ్చింది—

మాఁవ వచ్చేస్తే చాలు. ఇక లోకమేమైపోయినా వర్వాలేదు అన్పించింది—మాఁవకి తనంటే వల్లమాలిన ప్రేమ. తనకు మాఁవే ప్రాణం—కాళింది మననులో ఎప్పటివో జ్ఞాపకాలు!

సిమ్మెంట్ ఫ్యాక్టరీలో వనిచేసే మాఁవ తన యిరవయ్యో ఏట తన మెడలో తాళి కట్టేడు—మొదటి రెండేళ్ళూ జీవితం నంతృప్తిగానే గడిచింది—ఆ తర్వాతే అనంతృప్తి మొదలయ్యింది—తన కడుపు వండాలనే ఆశ మొదలయ్యింది—ఆ ఆశ తీరనేలేదు—అనుకోని దెబ్బ బలంగా తగిలింది. అందరితోబాటు ఫ్యాక్టరీ నమ్మెలో పాల్గొన్నందుకు మాఁవ చేసే ఆ తాత్కాలిక కళాసీ ఉద్యోగంకాస్తా వూడిపోయింది—దిక్కుతోచని వక్షుల్లా ఓ నెల రోజులు విలవిల్లాడేరు. ఆకలంటే ఏమిటో బాగా తెలిసొచ్చింది—కూడబెట్టుకున్న డబ్బు అయిపోయింది. కొనుక్కున్న గిన్నెముంతా బజారుపాలయ్యాయి. "వని లేకపోతేనేం. ఈ కండల్లో బలం లేకపోలేదు—నేను రిక్షా తొక్కుతా" అన్నాడో రాత్రి. నీళ్ళు నిండిన కళ్ళతో మాఁవవేవు చూసింది. "అవును—ఏద్రైతే కష్టంకాదూ? అచ్చరంముక్క రానోళ్ళకి బతుక్కోనం ఏవనైనా ఒక్కటే" అన్నాడు.

నంవత్సరంపాటు అద్దెరిక్షా తొక్కాడు—ఆ నమయంలోనే బతుకుచీకట్లోకి దూసుకొచ్చిందో ఆశాకిరణం!

ఆ రోజు మాఁవ వస్తే ఆ శుభవార్త చెప్పాలని ఎంతగా వరితపించి పోయిందో! బాగా చీకటివడ్డాక వచ్చిన మాఁవకు వేన్నీళ్ళిచ్చింది—ఇష్టమైన కూర చేసింది—వడుకోబోయే నమయంలో నెమ్మదిగా చెప్పింది—

"మన బతుకు బండిలోకి మూడోమనిషి ఒన్తున్నాడూ" అని—నంతోషంవట్టలేక. మాఁవ తననుక్కిరిబిక్కిరి చేసేసేడు—

మరో నెల్లాళ్ళకే మాఁవ సొంతబండిని అమర్చుకున్నాడు. అంతా పుట్టబోయే బిడ్డ అదృష్టమే అని మురిసిపోయింది తను—'అట్టే మార్పులేకుండానే జీవితాలు వెళ్ళిపోతున్నాయి' నిట్టూర్చింది. చీకట్లోనే దూరంగా ఏదో అకారం కదిలినట్లైతే చటుక్కునలేచి వంచలోకొచ్చింది. గుడిసె చుట్టూ అప్పుడే పాదాలు మునిగేటట్లు నీరు చేరింది—ఆ నీటిని తోసుకుంటూ రిక్షాను లాగుతూవస్తున్నాడు ఆదినారాయణ. కాళిందికి ప్రాణం లేచివచ్చినట్లయింది. రిక్షాను వేవచెట్టు మొదట్లోవుంచి గుడిసెలోకి వస్తున్న నారాయణను చూస్తుంటే బాగాతడిసి ఆలిసిన పావురవు పిల్ల గుర్తొచ్చింది.

తల తుడిచి, కట్టుకుందికి పొడిబట్టలిచ్చి అన్నంపెట్టాక అడిగింది. "పెందరాడే వొస్తానన్న వాడివి ఎందుకు రాలేదు! అని— "మంచి బేరం తగిలిందే—ట్రిప్పుకి అర్రూపాయలు—ఏం చేయమంటావ్—ఒగ్గేయబుద్ధి కాలేదు" అన్నాడు నారాయణ.

"నువ్వు గట్టిగుంటే వర్లేదు—నిన్ననేగా లేచిందీ"

"నిజమే—కానీ ఒళ్ళు దాచుకుంటే పొట్టలు నిండవుగా!"

కాళింది మరేం మాట్లాడలేకపోయింది—వక్కవేశాక దీవంవత్తిని తగ్గించి మాఁవ వక్కలోకిదూరి "మనలో ఆడేళ్ళు కూడా కూలిచేసి అంతోయింతో నంపాయిస్తారు—నేనదీ చేయట్లేదు" అంది—

"నా కళ్ళకి నువ్వెట్లే పువ్వెట్లే నలక్కుండా వుండాలనే వుండేదీ—నువ్వు కట్టవడితే నాను నూడలేనే! అన్నాడు నారాయణ. మాఁవ కళ్ళలోని ప్రేమకీ గొంతులోని ఆప్యాయతకీ కాళింది మనను గంగై పొంగింది—

ఎవ్వుడువట్టిందో నిద్ర... బయట ఏవో కేకలు విన్పిస్తే ఉలిక్కిపడి లేచారిద్దరూ—గుడిసెలోకి నీళ్ళు... గుమ్మందిగితే మోకాళ్ళలోతు నీళ్ళు! బయట జనం... కేకలూ అరుపులూ—తూర్పుదిక్కున ఎర్రటి వెలుగు!

'గోదారికి వరదొచ్చిందంట—ఎక్కడో గట్టుకి గండ్లు కూడా వడ్డాయంట—వరదనీరు ముంచుకొస్తోందట" అన్నారెవరో—

'గ్రామాన్ని ఖాళీ చేసెయ్యండి. వెంటనే నుస్థిర ప్రాంతాలకు తరలండి." అంటున్నారెవరో—



నర్తకి

**పులగం లక్ష్మీకాంతం**

విశాఖ డ్యాన్స్ అకాడమీ వారి "నృత్య విభావరి" కార్యక్రమంలో పాల్గొని నట రాజ పదం, మహాగణపతి స్తోత్రం, తిల్లానా, నరశిజాక్షులు (శబ్దం), జానపద నృత్యం చేసి ప్రేక్షకుల ప్రశంసలు పొందింది పులగం లక్ష్మీకాంతం.

కూచిపూడి, భరతనాట్యాలలో మహంతి వెంకటేశ్వరరావు, లక్ష్మి మహంతి గార్ల వద్ద శిక్షణ పొందుతున్నది చిరంజీవి లక్ష్మీకాంతం.

—విశాఖ విలేకరి

"ఒర్నాయనోయ్. మాకివ్వుడేం గతిరోయ్" ఏడుస్తోందోముసిల్ది।

"రండిరండి—నడవండి. ప్రాణాల్తో బయటవడండి"

ఆదినారాయణ కాళింది వంక చూశాడు—కాళింది గుడిసెలోకి దూకి ఉయ్యాల్లో నిద్రపోతున్న శివుడ్ని తీనుకుని గుండెలకు హత్తుకుని బయటికొచ్చింది—

"మనమూ ఎళ్ళిపోదాం మామా—నలుగురూ ఎటెల్తే అటే" అంది కాళింది వణికే కంఠంతో.

చేతికందిన వస్తువుల్ని బట్టల్ని గోతంలోవేసేడు ఆదినారాయణ. గుడిసె గుమ్మంలోంచి ముగ్గురూ బయటకొచ్చేరోలేదో ఫెళఫెళమంటూ విరిగి కూలింది వేవచెట్టు—అటు వరుగెత్తబోయేడు నారాయణ. అప్పటికే భయవడ్డంతా జరిగిపోయింది—ఆ చెట్టుకొమ్మల క్రింద నారాయణ రిక్షా భూమికంటుకుపోయింది.

"అన్తులకోనం చూడకండి. ప్రాణాల్ని దక్కించుకోండి" అరున్తున్నారెవరో. కాళింది ఒక చేత్తో శివుడిని అదిమివట్టుకుంది—రెండోచేత్తో మాఁవచెయ్యి వట్టుకుంది—వరుగులాంటి నడక... మోకాళ్లలోతు నీటిలో నడక! చావుబ్రతుకులమధ్య జీవన పోరాటం! ఒకవ్రక్క తమ ప్రాణాల్తోపాటు ఆన్తుల్ని వశువుల్ని రక్షించుకోవాలన్న తవన, మరోవ్రక్క నిన్సహాయత, ఉద్వేగం, భయాందోళనలూ.

ఎత్తయిన గుట్టమీదికి చేరుకున్నారంతా. తూరువు తెల్లబడింది. చీకట్లు చీలిపోయాయి—వానజోరు తగ్గింది. గాలి మాత్రం అలాగేవుంది।

గ్రామం వంక చూసింది కాళింది—అవ్పటికే వరద నీరు మిన్నాగులా గ్రామాన్ని కాటేసింది. కళ్ళెదుటే కూలిపోతున్న యిళ్లూ, వేళ్ళతోనహా పెకిలించుకుని విరుచుకువడుతూన్న చెట్లు; ఏ దిక్కూతోచక వరద నీటిలో మునిగితేలుతున్న మూగజీవాలూ, వంటచేలూ. ఒక్కసారి దుఃఖం పొంగుకొచ్చింది—

"వట్నంపోయే రోడ్డెక్కడండి... తరలిపొండి" అరుస్తున్నారెవరో—

వరుగులాంటి నడక... బతుక్కోనం వరుగు—మనను నిండా ఆవేదన! అటుచూస్తే గర్జిన్తూ గోదావరి. ఇటు చూస్తే ముంచేస్తూ వరదనీరు—మధ్య బితుకు బితుకుమంటూ జీవాలు! అటు చూస్తే ఎగిసివడే గాలికెరటాలు—ఇటుచూస్తే మునలిప్రాణాల ఆర్తనాదాలు. మధ్యలో వసిపిల్లల ఆకలికేకలు!

'ఒనదేవుడు శాంతించేడు. గాలిదేవుడా నువ్వు తగ్గు' అరుస్తూ దండాలు పెడుతున్నారు.

'చచ్చిపోయినా వర్వాలేదు. ఇక సాగలేం' మొండికేస్తున్నాయి కాళ్ళు.

"వరద తరుముకొస్తోంది. ఇంకేదారీలేదు. ఎక్కండి కొండ."

మొండికేసిన కాళ్ళే ముందు కురుకుతున్నాయి—చచ్చుబడ్డకాళ్ళు కూలిపోతున్నాయి—

'రేయ్ పెద్దోడా. నేరాలేన్రా నాయినా. నా వనినరి. నువ్వెళ్ళిపో"

"అమ్మా చిన్నతల్లీ నేనింక ఎత్తుకోలేనమ్మా. దిగమ్మా. దిగు"

"వసిది చలికి చుట్టుకపోతోందండీ—ఏందారీ"


"మాలచ్మి అనలే ఒట్టిమనిషివికావు. జాగర్తే" ఎన్నెన్నో కేకల్లాంటి మాటలు—ఆర్తనాదాల్లాంటి అరువులు ఆ కొండ ప్రాంతమంతా మార్మోగిపోతున్నాయి.

ఎంత పొద్దెక్కిందో తెలీదు—ఎంతదూరం ప్రయాణమో తెలీదు. గమ్యమేమిటో తెలీదు—తెలిసిందీ; కళ్ళెదుట కన్పిస్తున్నదీ ఒకే ఒక నిజం—వరవళ్ళుతొక్కుతూ గ్రామాల్ని వూడ్చిపెట్టుకుపోతూ రౌద్రంగా నముద్రంలోకి పోయేదారి!

"ఒరె య్యోంకూ తల్లి గోదారి తాండవంజేస్తుందిరా. అకాశానికి లెగుస్తుంది—ఈ గుట్టలూ కొండలూ ముంచేలావుంది" అంటున్నాడో అరవైఏళ్ళ వృద్ధుడు, గుండెలు బాదుకుంటూ ఏడుస్తూ.

"ముప్పైయ్ మూడేళ్ళ క్రితమూ వరదలొచ్చినై. కానీ ఇంతా? దీనిముందు అదెంత?"

కాళింది చంకలోని శివుడు ఏడ్పులంకించుకున్నాడు.




ఆకలి! ఆకలి!! ఎలా తీర్చాలి వాడి ఆకలిని? సరైన తిండి తినక తను వనికిరానిదయ్యింది—పోతపాలే! ముంతతో తెచ్చిన పాలన్నీ అయిపోయాయి. జీవధార... గోదారి నీళ్ళే బతికించాలి వాణ్ణి! అబగా ఆ నీళ్ళతోనే కడుపు నింపుకున్నాడు శివుడు. మళ్ళీ యీ మారు ఏడిస్తే ఏందారి?... ఆపై ఆలోచించలేకపోయింది.

"చూడండి... చూడండి... ఎవరో కొట్టుకొస్తున్నారు. మనిషా? శవమా? లాగండ్రా." అరిచారెవరో. ఆ వెంటనే యిద్దరు దూకేరు. "పాపం... ఎవరో తల్లి తీసుకుపోయిందప్పుడే—" ఒడ్డుకు చేర్చి పెదవి విరిచారు.

అందరిలోనూ మృత్యుభయం!

"అటు చూడండి. మనూరికుర్రాడిలాగే వున్నాడు"

"మావల్ల కాదు—కట్టెల్ని మేం తియ్యలేం" వెనకాడారు.

"మీరేం మనుమలర్రా." ఏభైఏళ్ళ గంగులు దూకి ఆ కుర్రాడిని ఒడ్డుకు తెచ్చేడు—"అయ్యో! పెసిడెంటు గారి మనవడు—ఇంకా వూపిరుంది'

చుట్టూ జనం మూగేరు.

అది విని గంగులు వంక చూసేరంతా.

'పాపం గంగులు! తన కూతురి యౌవనాన్ని కాజేసి దాని జీవితాన్ని బుగ్గిపాలు చేసిన ప్రెసిడెంటు మనవడిని చావు నుండి కాపాడేడు! మానవత్వమంటే అదర్రా'—అన్నారెవరో.

"కాళిందీ—మా అమ్మానాన్నలను చూస్తూంటావా" హెడ్మాష్టర్‌గారబ్బాయి వాసు దీనంగా అడుగుతూంటే తలతిప్పి చూసింది కాళింది.

'చూస్తానుగానీ నువ్వెక్కడికీ?"

"పాపం... వానంతి కనబడ్డంలేదట—వాళ్ళు వెతుక్కుంటున్నారు" నీళ్ళు నమిలేడు వాసు. కాళింది గ్రహించింది. వానుకు వానంతంటే ప్రేమ.

మరో అరగంటలోనే పిడుగులాంటి వార్త!

వానంతితోపాటు వాసు కూడా వరదనీట్లో శవంగా మారిపోయాడని. 'గోదారితల్లీ—ఆ యిద్దర్నీ అలాగేనా కలిపేదీ?" బిగ్గరగానే ఏడ్చేసింది కాళింది.

క్షణక్షణం భయం భయంగానే కాలం గడుస్తూనే వుంది—ప్రజల పరిస్థితి మరింత దయనీయంగా తయారౌతోంది.

ఆకలి! ఆకలి! వయసులోనివాళ్ళు ఆకల్ని అణిచేసుకుంటున్నారు—వయసుమళ్ళినవారు చేసేదిలేక మూల్గుతున్నారు—పసివాళ్ళు కన్నీళ్ళింకేవరకూ ఏడ్చి సొమ్మసిల్లిపోతున్నారు—

సేవా సంస్థలవారు ఒకరొకరే రాసాగేరు. వాళ్ళందించే ఆహారం కోసం ఈగల్లా పిల్లలు!

"బాబూ రెండొందల బస్తా బియ్యం కొట్టుకుపోయింది. నా బిడ్డ ఆకలి ఎవరాలకిస్తారు. మీరే బతికించండయ్యా' ఓ ముసల్ది ఏడుస్తోంది—

అందర్నీ ఓదారుస్తున్నారు వాళ్ళు. ధైర్యంచెప్పి ఆశ చూపుతున్నారు—హెలికాప్టర్లలో ఆహారపొట్లాలొస్తాయన్నారు. సురక్షిత ప్రాంతాలకు తరలించి కూడాగుడ్డా చూస్తామన్నారు—

'గట్లు బలహీనపడకుండా ఇసుకబస్తాలేసే పని మొదలుపెట్టేం. మీలో చేయగలిగినవాళ్ళు రండి. మంచి కూలిగూడా యిస్తుంది ప్రభుత్వం" అన్నారు.

"కూలొద్దు బాబయ్యా— తింటానికిప్పించండి. ఏ పనైనా చేస్తాం" అంటూ జనం ముందుకొచ్చేరు—వారిలో ముందునిల్చున్న మనిషిని చూసింది కాళింది.

'మాఁవా. నువ్వెళ్ళొద్దు మాఁవా—జౌరంతీసి రెండ్రోజులన్నా కాలేదు. నీ బదులు నేనెళ్తాను మాఁవా" అంది—ఆదినారాయణ చేతితోనే వారించాడామెను—వాళ్ళవెనకే కదిలిపోయాడు.

మళ్ళీ... మరో రాత్రి—కాళరాత్రి! ఈ రాత్రి గడిపేస్తే తెల్లారి వెళ్ళినవాళ్ళు రావొచ్చు. తిండానికైనా తేవొచ్చు—అక్కడున్న అందర్లోనూ అదే ఆశ! ఆ ఆశతోనే తూరుపుదిక్కువైపు చూస్తూనే గడిపేసేరంతా.

తూర్పు ఎర్రబడింది—వరదనీటి మట్టంకూడా కొంచెం తగ్గింది—అయితే గట్టంతా మనుమలూ శవాలూ జంతువులు పాముల మృతకళాబరాలూ. భయం అసహ్యం—జాలి కోపం—అన్నీ అందరిలోనూ. ఏమీచేయలేని నిస్సహాయత—ముక్కులు పగిలిపోయే దుర్గంధం.

'తల్లీ—బిడ్డ ప్రసవవేదన పడుతూందమ్మా—కాసింతమరుగు ఏర్పర్చండమ్మా' వేడుకుందో పెద్దింటి యిల్లాలు—మానవత చూపవలసిన సమయం—ఎవరికి వారే ఆపదలోవున్నా మరొకరిని ఆదుకోవాలనుకోడం! నలుగురూ చేరేరు—చీరలూ దుప్పట్లూ అడ్డువేసేరు—మరుగు ఏర్పర్చేరు—

మరో పదినిముషాల్లోనే మరోజీవి ఏడుస్తూ ఆవిర్భవించింది.

కాళింది చంకలోని శివుడు గంటయి ఏడుస్తున్నాడు— అది ఆకలి ఏడుపు! మాఁవ కోసం ఆత్రంగా ఎదురుచూస్తోంది కాళింది—

పనికెళ్ళినవాళ్ళు ఒకరూ ఒకరూ వస్తున్నారు—ముందుగా వచ్చినవాళ్ళు పిడుగులాంటి వార్తను మోసుకొచ్చారు—

"బస్తాలేస్తూ ఆదినారాయణ జారిపడ్డాడమ్మా. చూస్తుండగానే వరదలో అందకుండా పోయేడు!"

కాళ్ళ క్రింద కొండ క్రుంగిపోయినట్లయింది కాళిందికి—మనసు బావురుమంది—గొంతులో శక్తిలేదు—కళ్ళలో నీళ్ళులేవు. ఒక్క క్షణం కట్టెలామారింది—ఆ మారిన మనిషి మళ్ళీ శివుడి ఏడుపుతో ఈ లోకంలోకొచ్చింది—

కట్టెకు జీవాన్నిచ్చి, ఊపిరిపోసి పెంచే ప్రకృతే యింతనిర్దయంగా కబళిస్తూందా అన్పించింది—శివుడు గుక్కపెట్టేడు—

ఆకాశంలో విమానాలమోత మొదలైంది—'అవిగో వస్తున్నాయి' అన్నారంతా—ఆహారపొట్లాలు విమానాల్లోంచి జారవిడుస్తారట—ఒక్క పొట్లం దొరికి, ఒక్కపూట కడుపునిండితే మళ్ళీ నాలుగు రోజులు లేకపోయినా ఫర్వాలేదు—

"దేవుడా—మా జీవితాల్తో ఆటలాపి, మమ్మల్ని రక్షించు. ప్రకృతిలోని అన్ని శక్తుల్నీ అన్ని జీవనాధారాల్నీ దేవుళ్ళుగా పూజించే మాకెందుకీ శిక్ష? మా బిడ్డల్ని బతికించు—వాళ్ళకోసమైనా మమ్మల్ని బతికించు'—అందరితరఫునా కాళింది మనసులో ప్రార్థించింది—

"పసిపిల్లల ఆహారం కూడా విమాల్లోంచి జారవిడుస్తున్నారట—" అన్నారెవరో—కాళింది కళ్ళు ఆశగా మెరిశాయి—పొట్లాల కోసం పరుగులెత్తింది—

కొందరికి పొట్లాలు అందుతున్నాయి—అబగా తింటున్నారు—కాళిందికీ ఒకటి అందింది—ఆయాసం తీర్చుకుంటూ పొట్లంవిప్పి తినబోతూ శివుడి వంక చూసింది—

అంతే! ఆమె గుండెల్లో వెలువడ్డపిచ్చికేక కొండ శిఖరంమీంచి దిక్కులు పిక్కటిల్లేలా ప్రతిధ్వనించింది—ఆమె కళ్ళు వరద గోదావరిలా పొంగేయి.

కాళింది నయనాలు వరదగోదారిలానే పొంగాయి—గతం విన్పించిన విషాదగీతాలను తల్చుకుని ఒక్కమారు బావురుమంది.

ఆమె జ్ఞాపకాలనిండా చిన్నారి శివుడే!

"బాబూ శివా! నువ్వూ మీ అయ్యాలేని యీ ఒంటరి చీకటి బతక్కూడదనే అనుకున్నానయ్యా. కానీ నాకాభగవంతుడి నుండి పిలుపురాలేదు. ఆ వరదలోనే అమ్మనూ అయ్యనూ పోగొట్టుకున్న మరో చిన్ని శివుడికి తల్లినికాని తల్లినై ఆదుకోవాల్సివచ్చింది బాబూ—ఆ చిన్ని శివుడిలోనే నిన్ను చూసుకుంటూ యీ చీకటిబతుక్కే అర్థంకల్పించుకుని బతుకుతున్నానయ్యా"

కాళింది మనసు బాధగా మూల్గింది.

కొడిగట్టిన దీపం గాలిని జయించలేక రెపరెపలాడుతోంది—ఆ చిన్న దీపాన్ని రక్షించే ప్రయత్నంలో తన రెండుచేతుల్ని ముందుకు చాచింది కాళింది. □